ఇరుకు రోడ్లు.. ప్రజల ఇక్కట్లు

- పెద్దపల్లిలో రోడ్లు విస్తరించి ట్రాఫిక్ సమస్యలు తొలగించాలని వినతి
- పండగల సమయంలో వాహనదారులకు తప్పని పాట్లు



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ జామ్

పెద్దపల్లిరూరల్: పేరుకే పెద్దపల్లి.. అందునా ఇప్పుడు జిల్లా కేంద్రం. కానీ ఆ హోదాకు తగ్గట్టుగా కనీసం ప్రధాన రహదారులను విస్తరించకపోవడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణంలోని కమాన్ నుంచి జెండా, జెండా నుంచి మెయిన్‌రోడ్, అమర్‌నగర్ మీదుగా ప్రగతినగర్ చేరుకునే ప్రధాన రోడ్డు విస్తరణ జరగాల్సిన అవసరముంది. కానీ పాలకులు, అధికారులు అవేమీ పట్టకుండా ఎవరికీ నష్టం కలగొద్దనే రీతిన వ్యవహరించారు. ఇంకేముంది రూ.కోట్ల ప్రజాధనం వెచ్చించి పాత డ్రైనేజీలు, రోడ్ల స్థానంలో కొత్తవి నిర్మిస్తున్నారు. పోలీస్‌స్టేషన్ ప్రహరీ కూల్చి కొంతమేర విస్తరించారే తప్ప మరెక్కడా విస్తరణ ఊసే కనిపించడం లేదు. దీంతో రూ.కోట్లు వెచ్చించి రోడ్లు వేసింది వాహనాల పార్కింగ్ కోసమేనా.. అని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పండగ సమయంలో పరేషాన్..

పర్వదినాలు ఉన్నరోజుల్లో పెద్దపల్లితో పాటు పరిసర గ్రామాలు, మండలాల నుంచి సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చే వారితో జెండాకూడలి జనసందోహంగా మారుతుంది. అందుకు తోడు చిరువ్యాపారులు రోడ్డుపైనే దుకాణాలు ఏర్పాటు చేసి అమ్మకాలు సాగిస్తుంటారు. వారి వద్ద సామగ్రి కొనేందుకు వచ్చే వారు కాలినడకన కాకుండా ఆటోలు, ద్విచక్రవాహనాలతో రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇక మెయిన్‌రోడ్‌లో ట్రాఫిక్ పరమైన సమస్యలు నిత్యకృత్యమే. దుకాణాల ముందు స్థలం లేక, రోడ్లపైనే వాహనాలు నిలపడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

వన్ వేగా మార్చితే మేలు..

కమాన్ నుంచి జెండా కూడలికి వచ్చే వారిని సాగర్ రోడ్ మీదుగా మళ్లించడం, ప్రగతినగర్, అమర్‌నగర్ మీదుగా వచ్చేవారిని పాతబజార్, తిలక్‌నగర్ మీదుగా సాగర్‌రోడ్ వైపు మళ్లిస్తే మెయిన్‌రోడ్, జెండాకూడలి ప్రాంతాల్లో కొంతమేర ట్రాఫిక్ సమస్య తగ్గుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వివాహ ముహూర్తాలు, పండగలు ఉన్న రోజుల్లో జెండా, మెయిన్‌రోడ్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుందని, సామాన్య జనం రాకపోకలు సాగించేందుకు నానాతిప్పలు పడాల్సిందేనంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి మెయిన్‌రోడ్‌ను విస్తరించేలా చొరవ చూపడంతో పాటు, ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టిసారించాలని కోరుతున్నారు.

సెట్‌బ్యాక్ లేకున్నా అనుమతులు



పెద్దపల్లిలో రోడ్లు విస్తరించకపోవడంతో ట్రాఫిక్ కష్టాలు తలెత్తుతున్నాయి. కొత్తగా చేపట్టే నిర్మాణాలకు సైతం మున్సిపల్ అధికారులు సెట్‌బ్యాక్ లేకున్నా అనుమతులివ్వడం కూడా ట్రాఫిక్ సమస్యలకు కారణం. జిల్లా కేంద్రంగా మారిన పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ అమలు చేయాలి.

– తంగెడ రాజేశ్వర్‌రావు, బీజేపీ నాయకుడు

శాశ్వత పరిష్కారం చూపాలి



పెద్దపల్లిలోని కమాన్, జెండా, మెయిన్‌రోడ్, ప్రగతినగర్, బస్టాండ్ లాంటి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. పార్కింగ్ క స్థలం లేకనే ఇలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

– ఉప్పు రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు

ప్రజలు, వ్యాపారులు సహకరించాలి



పట్టణంలో వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పండగ సమయాల్లో జెండా, మెయిన్‌రోడ్ ప్రాంతాల్లో సమస్య కాస్త ఎక్కువగా ఉంది. ఆ సమయాల్లో రోడ్ డైవర్షన్ చేసి ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం. ప్రజలు, వ్యాపారులు కూడా సహకరించాలి.

– అనిల్, ట్రాఫిక్ సీఐ, పెద్దపల్లి

వరద సర్వే పేరుతో బురద రాజకీయాలు


మాట్లాడుతున్న హరీశ్‌రెడ్డి

గోదావరిఖని: వరద సర్వేపేరుతో బురద రాజకీయాలు చేసేందుకే సీఎం రేవంత్‌రెడ్డి శ్రీపాదఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటనకు వచ్చారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీశ్‌రెడ్డి అన్నారు. స్థానికంగా ఉన్న ఓ హోటల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట, సిరిసిల్ల, కామారెడ్డిలో వరదలు వస్తే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బురదచల్లాలనే ఉద్దేశంతో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వచ్చారన్నారు. ఇప్పటికైనా బురద రాజకీయాలు మానుకొని వరద బాధితులను ఆదుకొనే పనిలో నిమగ్నం కావాలని హితవుపలికారు. నాయకులు ఐత శివకుమార్, తస్నీమాబాను, జాహిద్‌పాషా, కృష్ణస్వామి, వంశీకృష్ణ, మేరుగు చంద్రమౌళి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జడ్జి గణేశ్

ఓదెల: విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ కోర్టు, ఓదెల కోర్టు ఇన్‌చార్జి గణేశ్ అన్నారు. ఓదెల మోడల్‌స్కూల్‌లో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు జడ్జికి స్వాగతం పలికారు. అనంతరం జడ్జి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంఈవో ఎర్ర రమేశ్, పొత్కపల్లి ఎస్సై రమేశ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

గణపతి విగ్రహానికి కరెన్సీతో అలంకరణ



సుల్తానాబాద్: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొలువైన లంబోదరునికి రూ.9,99,999 విలువ గల కరెన్సీ నోట్లతో శుక్రవారం రాత్రి ఆర్యవైశ్యులు అలంకరించారు. రూ.500, 100, 50, 20, 10 నోట్లతో అలంకరించారు. పట్టణంలోని పలువురు ఈ అలంకరణ చూసేందుకు తరలివచ్చారు.

సెప్టెంబర్ 1 నుంచి వార్షిక క్రీడాపోటీలు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలో వార్షిక క్రీడాపోటీలు సెప్టెంబర్ 1 నుంచి వార్షిక క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు జీఎం లలిత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1న బాస్కెట్‌బాల్, 2న, వాలీబాల్, 3న బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన ఉద్యోగులు క్రీడా పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

సింగరేణి సీఎంవోకు ఆత్మీయ సన్మానం

గోదావరిఖనిటౌన్: సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో) కిరణ్ రాజ్‌కుమార్ శుక్రవారం స్థానిక సింగరేణి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, అంబేడ్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీఎంవోను కలిసి సన్మానించారు. నాయకులు బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, మిట్టపల్లి రాజేందర్‌కుమార్, పెద్దెల్లి ప్రకాశ్, పానుగంటి రాజలింగం, ఉదయ్, పోగుల శేఖర్ పాల్గొన్నారు.

ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ అమలు చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: ఎస్‌సీసీఎల్ ఉద్యోగుల డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) ప్రక్రియలో ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ పాయింట్లను అమలు చేయాలని శుక్రవారం సింగరేణి సీఎండీ బలరాంకు సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు దుర్గాప్రసాద్, బొంకురి మోహన్ వినతిపత్రం అందజేశారు.

సంక్షిప్త వార్తలు

• 30న ఇసుక వేలం

సుల్తానాబాద్: మండలంలోని గర్రెపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 150 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఈనెల 23న సీజ్ చేశామని తహసీల్దార్ బషీరొద్దీన్ తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను ఈనెల 30న తహసీల్దార్ కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

• ఆరు గ్యారంటీల అమలులో విఫలం

రామగిరి: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీల అమలులో విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. హామీలు అమలు చేయాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. మండల ఉపాధ్యక్షుడు నాంసాని మహేశ్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివప్రసాద్, నాయకులు కొత్త కమలాకర్, బత్తిని శివ, రొడ్డ వరలక్ష్మి, కందుల రమేశ్, గసిరెడ్డి నాగరాజు, అరుణ్, సాయిరాం పాల్గొన్నారు.

• అధికారులకు వినతిపత్రం అందజేత

పాలకుర్తి: హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండల నాయకులు ఆరోపించారు. పాలకుర్తి ఎంపీడీవో, తహసీల్దార్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు మేరుగు నరేశ్, కుక్కలగూడుర్ మాజీ ఎంపీటీసీ బొడ్డు రాయమల్లు, బాలసాని మల్లేశం, జట్‌పట్ తిరుపతి, గండికోట తిరుపతి, సంతోష్, రామయ్య, రాకేశ్ పాల్గొన్నారు.

• గ్రామ సమస్యలు పరిష్కరించండి

రామగిరి: సింగరేణి భూనిర్వాసిత గ్రామమైన లద్నాపూర్ భూనిర్వాసితులకు పరిహారం చెల్లించేలా చూడాలని మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. 283మందికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ రాలేదని తెలపడంతో వారంరోజుల్లో సమస్యలు పరిష్కరించాలని సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌కు మంత్రి సూచించారు. మంథని మండలం బిట్టుపల్లి వద్ద నిర్వాసితులకు ప్లాట్స్‌కు సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించాలని మంథని ఆర్డీవో సురేశ్‌ను ఆదేశించినట్లు గ్రామస్తులు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, గ్రామస్తులు ఉన్నారు.

• సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

పెద్దపల్లిరూరల్: సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు సమాచారం అందించాలని షీటీం సభ్యురాలు స్నేహలత అన్నారు. పెద్దపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, మహిళల భద్రత, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.

• మండలస్థాయి క్రీడాపోటీలు

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సెప్టెంబర్ 1, 2తేదీల్లో ఎస్‌జీఎఫ్ఐ మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో నరేంద్రచారి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు అండర్–14, అండర్–17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు కె.ప్రణయ్, పీడీ (జడ్పీహెచ్ఎస్ ఎలిగేడు) 94925 55602, ఎల్.శ్రీనివాస్ పీడీ (జెడ్పీహెచ్ఎస్, సుల్తాన్‌పూర్) 9550901507, వి.శ్రీకాంత్ పీడీ(జెడ్పీహెచ్ఎస్, ధూళికట్ట) 94914 81519 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

• మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ కస్తూర్బాగాంధీ పాఠశాల సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోవడంతో విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రిన్సిపాల్ శ్రీదేవి ఇచ్చిన సమాచారంతో స్థానిక కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచు మాసు సతీశ్, ఎంపీవో అరిఫ్ హుస్సేన్ శుక్రవారం ప్లంబర్‌తో మరమ్మతు చేయించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్టును, వీధులకు ఇరువైపులా పిచ్చిమొక్కలను పంచాయతీ సిబ్బంది తొలగించారు.

• ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఓదెల: మండలంలోని మానేరు పరవళ్లు తొక్కుతోంది. మానేరు ప్రవహం ఎక్కువ కావడంతో మడక, కనగర్తి, ఇందుర్తి, పేట, గుంపుల గ్రామాలకు చెందిన రైతులు, పశువుల కాపర్లు అప్రమత్తమయ్యారు. పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ ఆధ్వర్యంలో మానేరు పరిసర ప్రాంతాలకు రైతులు, జాలర్లు, పశువుల కాపర్లు వెళ్లొద్దని సూచించారు.

• గ్రిల్స్‌లో ఇరుక్కున్న కారు డ్రైవర్ కాలు

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే ప్రధాన ముఖద్వారం గేటు ఎదుట ఏర్పాటు చేసిన పాత్‌వే గ్రిల్స్ ప్రమాదకరంగా మారాయి. శుక్రవారం రాత్రి సురేశ్ అనే కారు డ్రైవర్ కాలు గ్రిల్స్‌లో ఇరుక్కుపోయింది. గమనించిన ఈఈ రామన్, డీఈ జమీల్ స్పందించి బల్దియా సిబ్బందితో గ్రిల్స్ కట్ చేసి అతడిని బయటకు తీశారు.

• నేత్రదాన పక్షోత్సవాల బ్యానర్ ఆవిష్కరణ

ఓదెల: మండలంలోని పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో నేత్రదాన పక్షోత్సవాల కరపత్రాల బ్యానర్‌ను ఎస్సై దికొండ రమేశ్ శుక్రవారం ఆవిష్కరించారు. మాజీ సర్పంచు ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

లెవల్ క్రాసింగ్ గేట్ మరమ్మతుతో ఇబ్బంది



మరమ్మతు చేస్తున్న రైల్వే సిబ్బంది

ఓదెల: పొత్కపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని లెవల్ క్రాసింగ్ గేట్ మరమ్మతు పనులతో ప్రయాణికులు శుక్రవారం ఇబ్బంది పడ్డారు. గేట్ మరమ్మతుతో సుల్తానాబాద్ నుంచి జమ్మికుంటకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ప్రయివేట్ వాహనాలన్నీ ఒక్కగేట్ మీదుగా వెళ్లడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. రైల్వే శాఖ అండర్‌బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

క్లుప్తంగా

నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ రమేశ్

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ఊర చెరువులో నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ రమేశ్ శుక్రవారం పరిశీలించారు. జేసీబీతో ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను తొలగించివేశారు. ఏఈ రాజ్‌కుమార్, సెక్షన్ ఇన్‌చార్జి రాజు, నాగరాజు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్థికసాయం


నగదు అందజేస్తున్న సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రానికి చెందిన బైరి శ్రీనివాస్(45)ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం నిరుపేద మృతుని కుటుంబ సభ్యులకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు తరఫున మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ రూ.50వేలు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్యయాదవ్, నాయకులు బంగారి రమేశ్, సబ్బని రాజమల్లు, మాదాసు సతీశ్, పాట్యాల మొండయ్య, ఎనగంటి రవి, జిన్నా రాంచంద్రారెడ్డి, అల్లం దేవేందర్, సురేశ్, శ్రీధర్, ప్రేంసాగర్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

జ్యోతినగర్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. మాతంగికాలనీలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్లలో నీటిని ఎక్కువకాలం నిల్వ ఉంచొద్దని, నీటి నిల్వలు ఉంటే దోమలు వృద్ధి చెందుతాయన్నారు. నగరపాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా సీవో ఊర్మిళ, శ్వేత, వార్డు అధికారులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 2కే రన్


రన్‌ను ప్రారంభిస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు

ధర్మారం: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఇప్ప మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో క్లబ్ అధ్యక్షుడు మల్లేశం రన్‌ను ప్రారంభించారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులు అందించారు. లయన్స్ డిస్ట్రిక్టు అడ్మిన్ సామ ఎల్లారెడ్డి, డిస్ట్రిక్టు పీఆర్‌వో తస్నీరు రాజేందర్, పాస్ట్ జర్నీ గడ్డం లింగారెడ్డి, లయన్ వీపీ నాడెం శ్రీనివాస్, సెక్రటరీ భూతగడ్డ రవి, ట్రెజరరీ మిట్టపల్లి చంద్రకాంత్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కొమురయ్య, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ పిలుపునిచ్చారు. యైటింక్లయిన్‌కాలనీ జోన్–3 కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి శుక్రవారం ఆయన పోస్టర్ ఆవిష్కరించారు. రమేశ్, వెంకటేశ్, రాము, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఓటరు జాబితాలను పరిశీలించాలి

కాల్వశ్రీరాంపూర్: అధికారులు ఓటరు జాబితా విడుదల చేశారని, అనేక గ్రామాల్లో ఓటరు జాబితాలో తప్పులు దొర్లాయని మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల్లో పరిశీలించి 30న మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ సర్పంచులు సదానందంగౌడ్, రమేశ్, రవీందర్‌రెడ్డి, నాగార్జున్‌రావు, నాగరాజు, మల్లారెడ్డి, లావణ్య, నాయకులు సదానందం, దేవయ్య, చందు ఉన్నారు.

విద్యార్థులకు క్రీడాసామగ్రి అందజేత

ఓదెల: ఓదెల మోడల్‌స్కూలు విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడా సామగ్రి అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు వాలీబాల్స్, వాలీబాల్ నెట్స్, రింగులు, స్కిప్పింగు తాళ్లు, చెస్‌బోర్డులు అందజేశారు. ఎంఈవో ఎర్ర రమేశ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీఈటీ కుమార్ పాల్గొన్నారు.

వాస్తవ లాభాల్లో 35శాతం వాటా చెల్లించాలి


గోదావరిఖని: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి వార్షిక లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు వాటాగా ప్రకటించాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్జీ–1 ఏరియా జీఎం కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాయకులు వడ్డేపల్లి శంకర్, నూనె కొమురయ్య, చెల్పూరి సతీశ్, ముదంపల్లి రాజేశం, దూట శేషగిరి, జనగామ మల్లేశ్, జోసెఫ్ పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో..

సింగరేణి కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్జీ–2 ఏరియాలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఐలి శ్రీనివాస్, బేతి చంద్రయ్య, మామిడి తిరుపతి, ముసుకుల అనిల్‌రెడ్డి, హరిప్రసాద్, సురేందర్, బేతి రవితేజ, బొడ్డు రమేశ్, దాసరి శ్రీనివాస్, వెంకటేశ్, మహేందర్, వినయ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

లాభాలను వెంటనే ప్రకటించాలి

రామగిరి: సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు లాభాల్లో 35శాతం వాటా చెల్లించాలని టీబీజీకేఎస్ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ దశలవారీగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావుకు వినతిపత్రాలు అందజేశారు. సెప్టెంబర్ 2న కొత్తగూడెంలో నిర్వహించనున్న ధర్నాకు కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్‌రెడ్డి, సెంట్రల్ సెక్రటరీలు దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఈసంపల్లి రమేశ్, పిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, సైండ్ల సత్యనారాయణ, వీరగోని సంతోష్‌గౌడ్, అల్లం తిరుపతి, గండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈపీ ఆపరేటర్లకు పదోన్నతి కల్పించాలి


వినతిపత్రం అందజేస్తున్న ఆపరేటర్లు

గోదావరిఖని: సింగరేణిలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు సీగ్రేడ్ పదోన్నతి కల్పించాలని కోరుతూ ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 ప్రాజెక్టులో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. సంస్థవ్యాప్తంగా వంద ఖాళీలు ఉండగా కేవలం 9మాత్రమే ఖాళీ ఉన్నాయని చూపించడం అన్యాయమన్నారు. గతంలో మాదిరిగా పాత తేదీతోనే పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం స్పందించకపోతే అమరణ నిరాహార దీక్ష చేపడతామని పేర్కొన్నారు. ఖాళీలతో సంబంధం లేకుండా పదోన్నతి కల్పించాలని కోరారు. సాలిగామ మల్లేశ్, వేల్పుల తిరుపతిరెడ్డి, నాగార్జున, సత్యనారాయణ, రవి, విజయ్‌కుమార్, తిరుపతిరెడ్డి, ఖరీం పాల్గొన్నారు. అనంతరం గని అధికారికి వినతిపత్రం అందజేశారు.

వినాయక మండపాల వద్ద కుంకుమ పూజ


యైటింక్లయిన్‌కాలనీ: కుంకుమ పూజలో భక్తులు


యైటింక్లయిన్‌కాలనీ: వ్రతంలో పాల్గొన్న మహిళలు


రామగిరి: కల్వచర్ల కౌండిన్యనగర్ గణేశ్ మండపంలో..


సుల్తానాబాద్‌లో కుంకుమ పూజ

యైటింక్లయిన్‌కాలనీ/జ్యోతినగర్/సుల్తానాబాద్/రామగుండం/ఎలిగేడు/రామగిరి/గోదావరిఖని టౌన్/కాల్వశ్రీరాంపూర్: జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద శుక్రవారం మహిళలు కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు చేశారు.

అవగాహన లేక ప్రభుత్వంపై ఆరోపణలు


మాట్లాడుతున్న చైర్మన్ రూప్లానాయక్

ధర్మారం: యూరియా కొరత అంశంలో అవగాహన లేకుండా మాజీ మంత్రి ఈశ్వర్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో యూరియా కొరత ఏర్పడితే రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపణలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర మంత్రి లక్ష్మణ్‌కుమార్ కలెక్టర్‌తో మాట్లాడి రైతులకు సరిడాడ యూరియా త్వరలోనే తెప్పిస్తున్న విషయాన్ని వారు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు విక్రయించిన ధాన్యంలో కటింగ్ పెట్టినా అప్పటి మంత్రిగా కొనసాగిన ఈశ్వర్ ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ప్రశ్నించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, వైస్‌చైర్మన్ అరిగె లింగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొల్లి స్వామి, ఓరం చిరంజీవి, ఓడ్నాల శంకరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, నాయకులు గంగారెడ్డి, సుమన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సొంత నిధులు, శ్రమదానంతో రోడ్డుకు మరమ్మతు


మరమ్మతు చేయిస్తున్న గ్రామస్తులు

జూలపల్లి: మండలంలోని చీమలపేటలోని 8వ వార్డులో రోడ్డును గ్రామస్తులు సొంత నిధులు వెచ్చించి శ్రమదానంతో మరమ్మతుల పనులు చేపట్టారు. వర్షాలకు గ్రామంలోని 8వ వార్డులో రోడ్లు నడవలేని స్థితికి చేరగా పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. నిధులు లేవని చెప్పడంతో సొంతంగా 35 ట్రిప్పుల మొరం తెప్పించి, శ్రమదానం చేసి మరమ్మతు చేశారు. ఇందుకు మాజీ వార్డు సభ్యులు పూర్తి సహకారం అందించినట్లు ప్రజలు తెలిపారు. మీస అభిషేక్, తొంటి సాగర్, శ్రీనివాస్, రమేశ్, హరీశ్, ఇరుకుల్ల సతీశ్ పాల్గొన్నారు.

మానేరు ఉధృతికి కొట్టుకుపోయిన వ్యవసాయ సామగ్రి



ముత్తారం: మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మానేరు ఉధృతికి వ్యవసాయ సామగ్రి కొట్టుకుపోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. గురువారం రాత్రి మానేరు ఉధృతి ఒక్కసారిగి పెరగడంతో రైతులు రాత్రివేళ మానేరుకు వెళ్లి తమ వ్యవసాయ సామాగ్రి తెచ్చుకున్నారు. వ్యవసాయ పైపులు, విద్యుత్ మోటార్లు, వైర్లు కొట్టుకుపోయాయని రైతులు వాపోయారు. మండలంలోని ఓడేడు, ముత్తారం, పారుపల్లి, ఖమ్మంపెల్లి మానేరు పరిసర ప్రాంతంలో వందల ఎకరాల వరి, పత్తి దెబ్బతిందని రైతులు వాపోయారు.